RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 20 పేజీలు - 04 వెల - 04/- బుధవారం16 అక్టోబర్ 2024

# నేటి నుంచే కొత్త మద్యం పాలసీ

## ఎపిలో మద్యం పాలసీ ఖరారు : డిజిటల్ పేమెంట్లకు అనుమతి




అమరావతి, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 15:
ఏపీలో నూతన మద్యం పాలసీ తేదీ ఖరారైంది. ఈనెల 16 నుంచి అంటే గురువారం నుంచే రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలులోకి రానుంది. ప్రతి మద్యం దుకాణంలోనూ డిజిటల్ పేమెంట్స్ జరిగేలా నిర్ణయం తీసుకుంది సర్కార్. గత ప్రభుత్వ హయాంలో డిజిటల్ పేమెంట్లకు గండిపడగా.. కూటమి ప్రభుత్వం మాత్రం డిజిటల్ పేమెంట్లు అందుబాటులోకి తీసుకుని వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డిజిటర్ పేమెంట్లు గణనీయంగా పెరిగాయి. జూన్ నుంచి ప్రతినెలా 9 శాతం పెరిగాయి. డిజిటల్ పేమెంట్ పద్ధతిని అవలంభించడం ద్వారా మద్యం అమ్మకాల్లో పారదర్శకత పెరిగింది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ మొత్తంలో ఆదాయం లభించనుంది. రాష్ట్ర పరిపాలనకు ఆ నిధులు ఉపయోగపడనున్నాయి. ఇకపై రాష్ట్ర వ్యప్తంగా అన్ని లిక్కర్ షాపుల్లోనూ నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేయనుంది ప్రభుత్వం. అన్ని షాపుల్లోనూ ప్రీమియం బ్రాండ్స్ అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు మద్యం టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ప్రతి మద్యం దుకాణంలోనూ ఆన్‌లైన్ పేమెంట్స్ అందుబాటులోకి వచ్చాయి. లాటరీ ప్రక్రియ విజయవంతం అయ్యింది. అలాగే టెండర్ల కోసం విదేశాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 3396 మద్యం దుకాణాలకు గాను 89882 దరఖాస్తులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో నూతన మద్యం పాలసీ అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఏపీలోని 3,396 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించగా.. రికార్డుస్థాయిలో 89,882 అప్లికేషన్లు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఒక్కో షాపునకు సగటున 25 మంది దరఖాస్తు చేశారని మంత్రి కొల్లు వెల్లడించారు. దీని ద్వారా ఏపీ ప్రభుత్వానికి రూ.1,798 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. సోమవారం లాటరీ నిర్వహించి మద్యం షాపులు కేటాయించినట్లు మంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఈనెల 16 నుంచి నూతన మద్యం పాలసీ ద్వారా విక్రయాలు జరగనున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ, మద్యం షాపుల కేటాయింపు సజావుగా జరిగింది. ఇకపై ఏపీలో మద్యం విక్రయాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు. ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే లిక్కర్ అమ్మకాలు జరుగుతాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. కొత్త బ్రాండ్స్‌ను టెండర్ కమిటీ ద్వారా ఫైనల్ చేసి తీసుకుంటాం. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. వైసీపీ హయాంలో ఇసుక, మద్యం విచ్చలవిడిగా అమ్మి జగన్ సొమ్ము చేసుకున్నారు. నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ నిబంధనలు పాటించకుండా ఇసుక తవ్వకాలు చేయడం వల్ల అనేక కేసులు నమోదు అయ్యాయి. అసలు జగన్ సర్కార్‌లో ఎంత ఇసుక తీశారో, ఎంత మేర విక్రయాలు జరిగాయో లెక్కలే లేవు. వైసీపీ చేసిన ఇలాంటి పనుల వల్ల ప్రజలపై భారం పడింది. తాజాగా ఏపీలో108 ఇసుక రీచ్‌లు గుర్తించాం. ఈనెల 16న 40 రీచ్‌లను ఓపెన్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాం. రాబోయే రెండు నెలల్లోపే ఉచిత ఇసుక అందుబాటులోకి వస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# వైసీపీ కీలక నేత సజ్జలపై లుక్ అవుట్ నోటీస్.. ?

- ఢిల్లీ విమానాశ్రయంలో అడ్డగింత!
- ముంబై నటి కాదంబరి జెత్వానీపై వేధింపుల కేసు
- నిందితులుగా సజ్జల, అవినాశ్, తలశిల తదితరులు
- నిందితులపై పోలీసుల లుక్ అవుట్ నోటీసులు



అమరావతి, ఆంధ్ర ప్రగతిఅక్టోబర్ 15:
బాలీవుడ్ నటి కాదంబరి జెత్వానీపై వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై లుక్ అవుట్ నోటీసు జారీ అయింది. దీంతో ఆయనను ఢిల్లీ విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు అడ్డుకున్నారు. తనను అడ్డుకోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. తాను ఇప్పుడే విదేశాల నుంచి వచ్చానని వారికి వివరించారు. దీంతో ఆయనను ఏపీకి వెళ్లేందుకు అధికారులు అనుమతించినట్టు సమాచారం.అయితే, అప్పటికే హైదరాబాద్ వెళ్లే విమానం టేకాఫ్ కావడంతో మరో విమానం కోసం వేచి చూడాల్సి వచ్చింది. జెత్వానీ కేసులో సజ్జలతోపాటు వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాశ్, తలశిల రఘురాంపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీచేసినట్టు తెలిసింది. కాగా, టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అవినాశ్, తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి కూడా నిందితులుగా ఉన్నారు.

# ఐఏఎస్ లకు చుక్కెదురు...

డీవోపీటీ ఇచ్చిన ఆదేశాలు పాటించాలన్న క్యాట్

ఇటీవల సొంత రాష్ట్రాల క్యాడర్ లకు పలువురు ఐఏఎస్ ల బదిలీ

క్యాట్ ను ఆశ్రయించిన ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, సృజన

డీవోపీటీ ఉత్తర్వులపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరణ

2లో




# ఏపీలో రహదారుల అభివృద్ధికి రూ.400 కోట్లు మంజూరు

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

200.6 కిలో మీటర్ల పొడవైన

12 రాష్ట్ర రోడ్ల అభివృద్ధికి మంజూరు



న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 15:
ఏపీకి కేంద్ర రహదారి, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గుడ్ న్యూస్ చెప్పారు. ఏపీలో రోడ్ల అభివృద్ధికి రూ.400 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన ఈ సమాచారం వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో 200.06 కిలో మీటర్ల పొడవైన 12 రాష్ట్ర రోడ్ల అభివృద్ధికి కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి (సీఆర్ఐఎఫ్) నుండి ఈ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గుంటూరు %-% నల్లపాడు రైల్వే మార్గంలో రూ.98 కోట్లతో శంకర్ విలాస్ ఆర్వోబీని నాలుగు వరుసలతో నిర్మించడానికి ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సమయంలో కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్ర అవసరాల గురించి చర్చించిన విషయం తెలిసిందే. చంద్రబాబు కలిసి వచ్చిన కొన్ని రోజుల్లోనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నుండి ఈ ప్రకటన వెలువడింది.

# నేడు క్యాబినెట్ ...


## కీలక పాలసీలపై తుది నిర్ణయం!

సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ భేటీ

ఆరు కీలక పాలసీలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం

మూడు నెలల పాటు ఆయా పాలసీలపై కసరత్తులు చేసిన అధికారులు

వరుస సమీక్షలతో దిశా నిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు




అమరావతి, ఆంధ్ర ప్రగతిఅక్టోబర్ 15:
ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర క్యాబినెట్ భేటీ జరగనుంది. రాష్ట్ర సచివాలయంలో జరగనున్న ఈ క్యాబినెట్ సమావేశంలో ఆరు నూతన పాలసీలపై చర్చించే అవకాశం ఉంది. ఈ నూతన పాలసీల అమలుకు సిద్ధమైన కూటమి ప్రభుత్వం, ముందుగా క్యాబినెట్ లో చర్చించనుంది. పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, ఎన్నికల హామీ మేరకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, పెట్టుబడులు ఆకర్షించేలా ఆయా శాఖల్లో నూతన పాలసీలు తీసుకురానున్నారు. ఈ పాలసీలపై అధికారులు మూడు నెలల పాటు విస్తృతస్థాయిలో కసరత్తులు చేసి, ఓ కొలిక్కి తీసుకువచ్చారు. ఇప్పటికే దాదాపు 10 శాఖల్లో నూతన పాలసీలను సిద్ధం చేశారు.ఇటీవల కాలంలో సీఎం చంద్రబాబు వరుసగా సమీక్షలు నిర్వహిస్తూ, పాలసీల రూపకల్పనపై అధికారులకు దిశానిర్దేశం చేస్తూ వచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, జాబ్ ఫస్ట్ ప్రధాన లక్ష్యంతో ఈ పాలసీలకు తుదిరూపు కల్పించారు. పారిశ్రామికాభివృద్ధి, ఎంఎస్ఎంఈ, ఎలక్ట్రానిక్స్, క్లీన్ ఎనర్జీ, ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలపై రేపు క్యాబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు.

# జిల్లాలకు ఇన్చార్జి మంత్రులను నియమించిన చంద్రబాబు..

2లో

# స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కీలక పరిణామం

స్కిల్ డెవలప్ మెంట్ వ్యవహారం ఈడీ దర్యాప్తు

సీమెన్స్ సంస్థ ఆస్తుల అటాచ్

ఢిల్లీ, ముంబయి, పుణేల్లోని ఆస్తుల అటాచ్




2లో

# దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది

ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లు

టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోడీ




న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 15:
నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలికమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది దిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. 'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.

# విద్యార్థులు ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 15:**
శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో మంగళవారం నాడు స్వామి వివేకానంద ఆడిటోరియంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల కళాశాల చైర్మన్ ఆచార్యులు డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ముందుగా కార్యక్రమంలో ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి చైర్మన్ రామకృష్ణారెడ్డి శ్రీమతి ప్రగతి మేడం,శ్రీ సుబ్బయ్య, విద్యార్థులు పూలమాల, పుష్పాలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీమతి ప్రగతి రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్రను చదవాలి అని అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఒక సామాన్య కుటుంబం నుండి అసామాన్య వ్యక్తిత్వంతో దేశ ప్రథమ పౌరుడిగా రాష్ట్రపతిగా విశేషమైన సేవలు అందించి దేశ ప్రజలకు మార్గదర్శకుడుగా నిలిచాడని ముఖ్యంగా మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా నిలిచారని అన్నారు. రామేశ్వరంలో ఒక సాధారణ కుటుంబంలో అక్టోబర్ 15, 1931న జన్మించారని ఉన్నతమైన చదువులు చదవటానికి కూడా ఇబ్బంది పడ్డారని కానీ పట్టు వదలని విక్రమార్కుడి లాగా ఇంజనీరింగ్ డిగ్రీ పట్టాలు పొంది దేశ రక్షణకు అవసరమైన భారత ప్రభుత్వ ఆయుధగార పరిశ్రమలో శాస్త్రవేత్తగా చేరి అచంచలమైన కఠోర శ్రమతో భారతదేశానికి అనేకమైన ఆయుధాలు క్షిపణులు తయారు చేసే స్థాయికి ఎదిగారని భారతదేశ ఇస్రో సంస్థకు అనేక సేవలు అందించారని శాస్త్రవేత్తగా కొనసాగుతూనే అనేకమైన ఉన్నతమైన పదవులను పొందుతూ అనేక సత్కారాలు సన్మానాలు పొందారు. భారత దేశ అత్యున్నత స్థానం రాష్ట్రపతికి ఎన్నికై నిజాయితీ దేశభక్తితో తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేసిన మహనీయుడని అన్నారు. అంతేకాక నిత్య విద్యార్థిగా ఉంటూ ఉపాధ్యాయుడిగా పరిశోధకుడుగా ఉపన్యాసకుడుగా అనేక కళాశాలలు యూనివర్సిటీలలో విద్యార్థులకు ఉపయోగకరమైన ఉపన్యాసాలు ఎన్నో ఇస్తూ యువతకు మార్గదర్శకుడు అయ్యాడు. దేశము నుండి తను పొందిన అనేక అవార్డులు సత్కారాలు ఆస్తులు పాస్తులు అన్ని తిరిగి దేశానికి ఇచ్చివేసి పుస్తక పఠనం తన జీవితాశయంగా ఎన్నో పుస్తకాలను చదివి అపారమైన జ్ఞానాన్ని ఏర్పరచుకొని ఆ జ్ఞానాన్ని విద్యార్థులకు నిరంతరం తన ప్రసంగాల ద్వారా బోధపరిచేవారు. కాబట్టి అటువంటి మహనీయుడైన ఏపీజే అబ్దుల్ కలాం యొక్క జయంతి రోజు విద్యార్థులు తప్పనిసరిగా ఆయన జీవితం ఆదర్శాలు కృషి పట్టుదల గురించి తెలుసుకోవాలని మీరు కూడా ఆ మార్గంలో నడుస్తూ గొప్ప శాస్త్రవేత్తలుగా గొప్ప వ్యక్తులుగా గొప్ప మనుషులుగా ఎదగాలని ఇలాంటి కార్యక్రమాలు కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దీని నుండి ఉత్తేజం పొంది విద్యార్థులు కూడా సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ విద్యార్థి జీవిత కాలానికి ప్రాధాన్యత ఇస్తూ శ్రద్ధగా చదువుకొని ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

కళాశాల ప్రిన్సిపల్ శ్రీ కేబీవి సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అబ్దుల్ కలాం జీవితంలో కూడా అనేకమైన ఒడిదడుగులు ఎదుర్కొన్నారు. ఆర్మీలో ఎన్నిక కాలేక కృంగి పోయారు. తర్వాత తేరుకొని మన నుండి ఒకటి దూరమవుతుందంటే ఇంకొకటి ఏదో దగ్గర అవుతుంది అన్న జీవిత సత్యాన్ని తెలుసుకొని నిరాశ పడకుండా తర్వాత అనేక ప్రయత్నాలు చేశాడు. అలాగా ఆ ప్రయత్నాల ఫలితంగా ఆర్మీ వారు ఉపయోగించే ఆయుధాలను క్షిపణులను తయారు చేసే శాస్త్రవేత్తగా ఎదిగి భారతదేశం గర్వించదగ్గ క్షిపణులను తయారు చేశారని కాబట్టి జీవితంలో ఓడిపోయిన నిరాశ నిస్పృహ చెందకుండా పోరాడుతూనే ఉండాలి నిరంతరం ఆలోచిస్తూనే ఉండాలి ఎక్కడ ఆగకూడదని జీవిత సత్యాన్ని విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల ప్రసంగాలు కూడా ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ లలితా సరస్వతి శ్రీమతి రమణమ్మ శ్రీ వసంత కుమార్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# నీటి కాలువలో పడేసిన

## మాజీ సీఎం ఎన్టీ రామారావు శిలాఫలకం

### -పట్టించుకోని విజయ డైరీ చైర్మన్, ఎండి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 15:**
విజయ డైరీ నీటి కాలువలో మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు విగ్రహాన్ని పడేడాని తీవ్రంగా ఖండిస్తున్నానుఅని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. విజయ డైరీ దగ్గర కు మేము వస్తున్నాము అని తెలుసుకొని మంగళవారం నాడు ఎన్టీ రామారావు విగ్రహాన్ని పెట్టిస్తున్నాము అని ఎదో లోకల్ ఛానల్ లో చెప్పడం సరికాదు అన్నారు .చనిపోయిన మాజీ సీఎం ఎన్టీ రామారావు శిలాఫలకాన్ని ఇలా కాలువలో పడేయడం రాష్ట్రంలో ఎవరు కూడా సాహించారు. గత ప్రభుత్వం లో ఎన్టీ రామారావు పేరు ఎక్కడ లేకుండా చేయాలని మీరు చేయడం జరిగింది. అందుకే ప్రజలు గుర్తు పెట్టుకున్నారు మీకు బుద్ది చెప్పరు. ఎవ్వరు అయితే విజయ డైరీ లో శిలాఫలకం పగలగొట్టి కాలువలో పడేసారో వారిని అయితే మేము మా పార్టీ వాళ్ళు వదిలే సమస్య లేదు అని హెచ్చరిస్తున్నాను. విజయ డైరీలో పార్టీలకతీతంగా చాలామంది పనులు చేస్తున్నారని గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నవాళ్లు ఎవరు కూడా ఇలాంటి పనులు చేయలేదు ప్రోత్సహించలేదు.

కానీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఎవరు ఏం చేయలేరులే ఏం పట్టించుకోరులే అని చెప్పి సెంటిమెంట్ గా ఉన్న చనిపోయిన మాజీ సీఎం ఎన్టీరామారావు శిలాఫలకాన్ని కాలవలో పడేయడం అనేది చాలా



బాధాకరం. విషయం తెలిసిన వెంటనే ఇక్కడికి వచ్చి ఎండి తో మాట్లాడి అపాలజీ చెప్పించి మరి ఎన్టీ రామారావు శిలాఫలకానికి పాలాభిషేకం చేపించి అక్కడ పెట్టించడం జరిగింది. అనంతరం ఎండి ఆఫీస్ కు రావడం జరిగింది ఎండి ఆఫీస్ లో ప్రోటోకాల్ ప్రకారం సీఎం నారా చంద్రబాబు నాయుడు సంబంధిత మంత్రి అచ్చం నాయుడు ఫోటో లేకుండా మాజీ సీఎం జగన్, రాజశేఖర్ రెడ్డి, గంగుల వారి ఫోటోలు ఉన్నాయి ఏమని అడిగితే ప్రభుత్వంకు సంబంధం లేదు అంటున్నారు. ప్రభుత్వానికి సంబంధం లేకుంటే మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శిలాఫలకం ఎందుకు ఉంటుంది ప్రైవేట్ సంస్థలలో ఇవన్నీ పెట్టుకుంటారా ఇది గవర్నమెంట్ కిందికి వస్తుంది కాబట్టే ఎన్టీ రామారావు శిలాఫలకం ఇక్కడ ఉంది. ఇంకా ఎండి ఆఫీస్ లో సీఎం జగన్మోహన్ రెడ్డి అని ఫోటో కింద రాసి పెట్టుకుని ఉన్నారు. మీరు ఇంకా భ్రమలోనే ఉన్నట్టున్నారు మేమే మంత్రులం మేమే ముఖ్యమంత్రులం మేము ఎమ్మెల్యేను అనుకొని పిచ్చిలో ఉన్నారు హాస్పిటల్ లో ఎక్కడ చూపించుకోవాలో తెలియకుండా మెంటల్ హాస్పిటల్ లో నేను జాయిన్ చేపిస్తా. నంద్యాల జిల్లాలో ఇంకా మెంటల్ వాళ్ళు ఎక్కువగా ఉన్నారు చైర్ లో కూర్చుంటే ఫ్రస్టేషన్ గా ఫీల్ అయి ఫోన్ చేసి మరీ బెదిరిస్తున్నారు నువ్వు ఎవరిని బెదిరిస్తున్నావో ఎందుకు బెదిరిస్తున్నావో నీ కథ ఏందో నీకే తెలియదు విజయ డైరీ లో ఐదేళ్ల నుంచి ఏమేమి చేస్తున్నారో అన్ని తెలుసు మాకు, శిలాఫలకం ఎందుకు పగలగొట్టారని అడిగితే ఆన్సర్ లేదు అక్కడ సీసీ కెమెరాలు లేవు మీరు ఇవన్నీ పట్టించుకోరా నేనేదో కుర్చీలో కూర్చున్నానని ప్రెస్టేషన్ లో ఏదేదో మాట్లాడుతున్నారు.

ఎవరినైతే టచ్ చేయకూడదో వారి శిలాఫలకాన్ని ఈ రోజు మీరు కాలువ పడేశారు ఏమైనా అంటే నా వెనకాల మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి ఫరూక్ టీజీ భరత్ ఉన్నారంటూ ఎండి చైర్మన్ మాట్లాడుతున్నరు అంట వాళ్లందరూ ఎందుకు ఉంటారు. టిడిపి ప్రభుత్వాన్ని కాదని వైసీపీ వాళ్లకు సపోర్ట్ చేస్తారా. కావాలని వారి పేర్లు చెప్పి వాళ్లను ఇబ్బందికి గురి చేయడం పద్ధతి కాదు.

కచ్చితంగా శిలాఫలకాలు పగలగొట్టిన వారిని శిక్షించాలని చెప్పి ఎస్పీ గారికి మరియు కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది.

# ఏపీలో జిల్లాలకు ఇన్చార్జి మంత్రులను నియమించిన చంద్రబాబు..

విజయనగరం జిల్లాకు అనిత
మన్యం, కోనసీమ జిల్లాలకు అచ్చెన్నాయుడు
ఏలూరు జిల్లాకు నాదెండ్ల మనోహర్
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో దూకుడు పెంచుతున్నారు. ఇందులో భాగంగా ఈరోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఇన్చార్జి మంత్రులను నియమించారు.

జిల్లాల వారీగా ఇన్చార్జి మంత్రులు వీరే:

శ్రీకాకుళం – కొండపల్లి శ్రీనివాస్
విజయనగరం – వంగలపూడి అనిత
పార్వతీపురం మన్యం, కోనసీమ జిల్లాలు – అచ్చెన్నాయుడు
విశాఖపట్నం – డోలా బాలవీరాంజనేయ స్వామి
అల్లూరి – గుమ్మడి సంధ్యారాణి
అనకాపల్లి – కొల్లు రవీంద్ర
కాకినాడ – పి నారాయణ
తూర్పుగోదావరి – నిమ్మల రామానాయుడు
పశ్చిమగోదావరి, పల్నాడు జిల్లాలు – గొట్టిపాటి రవికుమార్
ఏలూరు – నాదెండ్ల మనోహర్
కృష్ణా – వాసంశెట్టి సుభాష్
ఎన్టీఆర్ – సత్యకుమార్ యాదవ్
గుంటూరు – కందుల దుర్గేశ్
బాపట్ల – కొలుసు పార్థసారథి
ప్రకాశం – ఆనం రామనారాయణరెడ్డి
నెల్లూరు – మహ్మద్ ఫరూఖ్
కర్నూలు – నిమ్మల రామానాయుడు
నంద్యాల – పయ్యావుల కేశవ్
అనంతపురం – టీజీ భరత్
తిరుపతి, శ్రీ సత్యసాయి జిల్లాలు – అనగాని సత్యప్రసాద్
కడప – ఎస్ సవిత
అన్నమయ్య – బి.సి. జనార్దన్ రెడ్డి
చిత్తూరు – రాంప్రసాద్ రెడ్డి

# ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కీలక పరిణామం

**స్కిల్ డెవలప్ మెంట్ వ్యవహారం ఈడీ దర్యాప్తు**

**సీమెన్స్ సంస్థ ఆస్తుల అటాచ్**

**ఢిల్లీ, ముంబయి, పుణే నగరాల్లోని ఆస్తుల అటాచ్**

అమరావతి, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 15:
ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. రూ.23.54 కోట్ల మేర ఆస్తులు అటాచ్ చేసినట్టు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నేడు ప్రకటించింది. ఢిల్లీ, పుణే, ముంబయి నగరాల్లోని సీమెన్స్ సంస్థ ఆస్తులు అటాచ్ చేసినట్టు ఈడీ వెల్లడించింది. అటాచ్ చేసిన ఆస్తుల్లో స్థిర, చరాస్తులు ఉన్నాయి.ఏపీ సీఐడీ కేసు ఆధారంగా స్కిల్ డెవలప్ మెంట్ వ్యవహారంలో ఈడీ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. స్కిల్ డెవలప్ మెంట్ అంశంలో నకిలీ ఇన్ వాయిస్ లతో వస్తువులు కొనుగోలు చేసినట్టు, నిధులను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించినట్టు ఈడీ దర్యాప్తులో గుర్తించినట్టు తెలుస్తోంది. డీటీసీఎల్ ఎండీ ఖాన్విల్కర్, సీమెన్స్ మాజీ ఎండీ సుమన్ బోస్, ముకుల్ చంద్ ల ఆస్తులను కూడా అటాచ్ చేసినట్టు సమాచారం. ఈ కేసులోనే ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలో జైలుకు వెళ్లారు. ఆయనను సీఐడీ అరెస్ట్ చేయడంతో 53 రోజులు జైల్లో ఉన్నారు.

# ఐఏఎస్ లకు చుక్కెదురు...

## డీవోపీటీ ఇచ్చిన ఆదేశాలు పాటించాలన్న క్యాట్

అమరావతి, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 15:
తాము ప్రస్తుతం విధులు నిర్వర్తించే చోటే కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించిన తెలంగాణ, ఏపీ ఐఏఎస్ అధికారులకు చుక్కెదురైంది. వారి పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించింది.

గతంలో ఏపీకి కేటాయించినా ఇంకా తెలంగాణలోనే విధులు నిర్వర్తిస్తున్న ఆమ్రపాలి, వాణీప్రసాద్, వాకాటి కరుణ... తెలంగాణకు కేటాయించినా ఏపీలో విధులు నిర్వర్తిస్తున్న సృజనను తమ సొంత క్యాడర్ రాష్ట్రాలకు వెళ్లాల్సిందిగా ఇటీవల డీవోపీటీ ఆదేశాలు ఇచ్చింది. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ పై నలుగురు ఐఏఎస్ లు క్యాట్ లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని క్యాట్ ను కోరారు.

ఈ పిటిషన్లపై క్యాట్ నేడు విచారణ చేపట్టింది. ఐఏఎస్ అధికారుల తరఫున న్యాయవాదులు




వాదనలు వినిపించారు. డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతున్నామని వారు క్యాట్ కు విన్నవించారు. ఈ నెల 16న రిలీవ్ కావాలని డీవోపీటీ ఆదేశాలు ఇచ్చిందని, అయితే, హైకోర్టు ఆదేశాల మేరకు ఐఏఎస్ ల అభ్యర్థనను డీవోపీటీ పరిశీలించాలని న్యాయవాదులు కోరారు.

డీవోపీటీ నేరుగా నిర్ణయం తీసుకోకుండా, ఏక సభ్య కమిటీని నియమించిందని, కానీ, ఐఏఎస్ ల కేటాయింపుపై నిర్ణయాధికారం డీవోపీటీకే ఉంటుందని వారు స్పష్టం చేశారు. అలాంటప్పుడు ఏక సభ్య కమిటీ సిఫారసును డీవోపీటీ ఎలా అమలు చేస్తుందని న్యాయవాదులు ప్రశ్నించారు.

ఏక సభ్య కమిటీ డీవోపీటీకి ఇచ్చిన నివేదికను ఐఏఎస్ లకు ఇవ్వలేదని వారు క్యాట్ దృష్టికి తీసుకెళ్లారు. కమిటీ నివేదికను ఐఏఎస్ అధికారులకు ఇవ్వకుండానే డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చిందని ఆరోపించారు.

ఈ వాదనలు విన్న క్యాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వరదల కారణంగా ఏపీలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటప్పుడు ఏపీకి వెళ్లి వరద ప్రాంతాల్లో ప్రజలకు సేవ చేయాలని లేదా? అని సూటిగా ప్రశ్నించింది.

డీవోపీటీ ఏక సభ్య కమిటీని నియమించినప్పుడే ఐఏఎస్ లు ఎందుకు స్పందించలేదని నిలదీసింది. ఎందుకు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయలేదని క్యాట్ ప్రశ్నించింది. ఇలాంటి పరిస్థితుల్లో డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది.

# దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు: ఏపీఎస్డీఎంఏ

**దక్షిణ బంగాళాఖాతంలో మరింత బలపడిన అల్పపీడనం**

**రాగల 12 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం**

**ఈ నెల 17న ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరానికి చేరే అవకాశం**



అమరావతి, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 15:
దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ఇది రానున్న 12 గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో ప్రవేశించి వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. ఈ వాయుగుండం గురువారం తెల్లవారుజామున ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరాలకు చేరే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ వివరించింది. దీని ప్రభావంతో రేపు దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. మిగిలిన చోట్ల అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఎల్లుండి కూడా కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అదే సమయంలో దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు.

# దేశ భవిష్యత్తుకు నారీశక్తి అవసరం.!

## -బాలికల్లో దాగి ఉన్న నిద్రాణమైన శక్తిని వెలికితీయండి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 15:
దేశ భవిష్యత్తు కోసం నారీ శక్తి అవసరత ఎంతైనా ఉందని... ఆ దిశలో పయనించేందుకు మొక్కవోని దీక్షతో వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యార్థినులకు ఉద్బోధించారు.
మంగళవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొంటూ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, వరల్డ్ విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి తిరుపతిరావు, గర్ల్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ సువర్చల, డిప్యూటీ డిఎంహెచ్వో శారదాబాయి, అడ్వకేట్ హిమబిందు, మదర్ సొసైటీ ఫౌండర్ రామారావు, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థినిలలో సృజనాత్మకత ఆలోచనలు రేకెత్తించి ఏదైనా సాధించగలమన్న స్ఫూర్తిని తీసుకొచ్చారు. ప్రతిఏటా అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటామని ఈ ఏడాది “దేశ భవిష్యత్తు కోసం బాలికల దృష్టి” అనే థీమ్ తో బాలికలు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఎన్ని సవాళ్ళు ఎదురైనప్పటికీ అకుంఠిత దీక్షతో ముందుకు వెళ్లి సాధించే తపన ఉండాలన్నారు. అకడమిక్ విద్యతో పాటు బాలికల్లో దాగి ఉన్న నిద్రాణమైన శక్తిని వెలికి తీసి ప్రోత్సహించే బాధ్యత తల్లిదండ్రులు, గురువులదేనని ఆమె తెలిపారు. విద్యార్థులు ఉత్తీర్ణతతో పాటు, పోటీ పరీక్షలకు కూడ సిద్ధమై తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు విశేష కృషి చేయాలన్నారు. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని మరింత ప్రతిభ కనబరిచేందుకు







విద్యార్థి దశ నుండే ఉత్సాహంతో ముందుకెళ్లాలన్నారు. ప్రతి విషయాన్ని విశ్లేషించి తెలియని విషయాలను మొహమాట పడకుండా ప్రశ్నించి తెలుసుకుంటే జీవితంలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థి దశలో అనేక ఆకర్షణీయమైన వస్తువులపై మమకారం ఉంటుందని.... స్వశక్తితో ఆ వస్తువులను సంపాదించుకొనే కష్టపడే మనస్తత్వం కలిగి ఉండాలన్నారు.
విద్యనభ్యసించే చదువుతో పాటు పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ విజ్ఞానాన్ని పెంపొందించుకొంటే సంబంధిత విషయాలపై సంపూర్ణ పరిజ్ఞానం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. గత ఐదారు సంవత్సరాల నుండి గమనిస్తే అబ్బాయిలు వద్దు అమ్మాయిలే జన్మించాలన్న ఆలోచనలతో తల్లిదండ్రులు ఉన్నారని.... భవిష్యత్తులో అమ్మాయిలే కావాలన్న దృక్పధానికి వచ్చే పరిస్థితులు ఉన్నాయన్నారు. అబ్బాయిలతో పాటు అమ్మాయిలను కూడా సమాన దృష్టితో చూసే ధోరణి తల్లిదండ్రులు కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. అనుకోని పరిస్థితులలో అవాంఛనీయ సంఘటనలు ఎదురైనప్పుడు అమ్మాయిలకు సున్నితమైన నైపుణ్యాలతో పాటు ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు కలిగి ఉండే దిశలో శిక్షణ పొందాలన్నారు.
మొబైల్ వినియోగంతో పాటు పుస్తక పఠనానికి కూడా అధిక ప్రాధాన్యత నిచి మానవతా, నీతి నైపుణ్యాల విలువలతో కూడిన పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. మంచి స్థాయిలో నిలబడాలన్న కలను సార్థకం చేసుకునేందుకు నిత్యం ప్రయత్నించాలన్నారు. దేశ భవిష్యత్తు, ఆర్థిక పరిస్థితి బలంగా ఉండాలంటే స్త్రీ శక్తి సేవలు అవసరమన్నారు. కుటుంబ అభివృద్ధితోపాటు సమాజ, జిల్లా, రాష్ట్ర,దేశ అభివృద్ధికి కూడా మహిళలు రాణించి పదిమందికి స్ఫూర్తిదాయకంగా వుంటూ తోటి వారిని ప్రోత్సహించాలన్నారు. ప్రతి విద్యార్థిని నాయకత్వ లక్ష్యాలను అలవర్చుకొని తల్లిదండ్రులు, గురువులతో పాటు దేశం గర్వపడే స్థాయికి వెళ్లాలని ఆమె హితవు పలికారు.
అంతకుముందు వివిధ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రదర్శించిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. మహిళా సాధికారతపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన స్టాళ్లు ఆకర్షించే రీతిలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినిలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీశైలం కూడళ్లలో ట్రాఫిక్ ఐలాండ్స్ ఏర్పాటు.

## -ఆత్మకూరు డిఎస్పి ఆర్ .రామంజినాయక్.

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం అక్టోబర్ 15:
రాబోయే కార్తీకమాసం దృష్ట్యా శ్రీశైలం పోలీసు స్టేషన్ పరిదిలో ఆత్మకూరు డి.ఎస్.పి ఆర్.రామంజినాయక్ ఆద్వర్యంలో శ్రీశైలం పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.ప్రసాదరావు శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయ ప్రాంతంలోని అన్ని ప్రధాన కూడళ్లలో అనగా నంది సర్కిల్ జంక్షన్,నంది మండపం జంక్షన్,మల్లికార్జున సదన్ జంక్షన్ అన్నదానం సత్రం జంక్షన్, సహస్ర హెూటల్ జంక్షన్, పుష్కరిణి జంక్షన్, సబీమ్స్ హాస్పిటల్ జంక్షన్, బస్టాండ్ జంక్షన్, పాతాళగంగ జంక్షన్ మొదలగు ప్రాంతాలలో విజయవాడ కొత్త కావేరీ ఏజెన్సీ వారు విరాళంగా ఇచ్చిన 10 పోలీస్ ట్రాఫిక్ బూత్లు( ట్రాఫిక్ ఐలాండ్)లను రాబోయే కార్తీకమాసంను దృష్ఠిలో ఉంచుకొని భక్తులకు ,ప్రయాణికులకు వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ ను క్రమబద్దీకరించుటకు ఈ 10 ట్రాఫిక్ ఐలాండ్ ప్రారంబించడం జరిగింది.




# సీనియర్ పాత్రికేయుడు మధు తల్లి సరోజమ్మ ను పరామర్శించిన మంత్రి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 15:
నంద్యాల సూర్య పేపర్ బ్యూరో ఇంచార్జ్ మధు తల్లి సరోజమ్మ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మంగళవారం మధ్యాహ్నం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శాంతిరామ్ హాస్పిటల్ నందు సరోజమ్మ చికిత్స తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ వెళ్లి సరోజమ్మ ని పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవడం జరిగింది. వారు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నానని మంత్రి ఫరూక్ తెలియజేశారు.



# ఈనెల 17న వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహిద్దాం

## -ఎంవీఆర్పీఎస్ పిలుపు



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 15:
ఈ నెల 17న రామాయణ గ్రంధకర్త,శ్రీరాముడిని దేవుడుగా పరిచయం చేసిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతిని వాల్మీకులతో పాటు రామ భక్తులు,హిందువులు ఘనంగా గ్రామాల్లో పట్టణాల్లో నిర్వహించుకొని ఐక్యత నిరూపించాలని,ఇది ప్రపంచ మానవాళి భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారని ,ఆంధ్రరాష్ట్రంలో కూడా ఘనంగా జరుపుకుంటున్న ఈ పండుగను రాష్ట్రంలోని ఎంవీఆర్పీఎస్ శ్రేణులు నగరాల్లో ర్యాలీలతో పాటు,సభలు,సమావేశాలు నిర్వహించాలని నంద్యాల జిల్లాలో,అందునా నంద్యాలలో వాల్మీకి బంధువులతో పాటు,రామ మరియు హిందు బంధువులతో ర్యాలీ నిర్వహించనున్నామని అందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని నంద్యాలలోని కార్యాలయంలో ముఖ్యనేతల సమావేశంలో ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులికొండన్న,ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు,రాష్ట్ర సహాయకార్యదర్శి జయరామ్ ,మధుగోపాల్,లాయర్సుబ్బారాయుడు,పరమేష్ ,శ్రీను ,కుమార్,పరమేష్ లు పిలుపు నిచ్చారు.

# పల్లె పండుగతో గ్రామ స్వరాజ్యం సాధ్యం.!

## -గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం.
## -పల్లె పండుగతో ప్రగతి పరుగులు - మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి గోస్పాడు అక్టోబర్ 15:
“పల్లె పండుగ” పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గోస్పాడు మండలం ఎస్ నాగులవరం గ్రామంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులను మంత్రి ఫరూక్ శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా ఎస్ నాగులవరం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద 10 లక్షల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణానికి మంత్రి ఎన్ ఎమ్ డి ఫరుక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, పల్లె పండగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని, గ్రామాల్లో ప్రజల



మౌలిక వసతుల కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారానికి కృషి చేయడమే జరుగుతుందని అన్నారు.గ్రామాల అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలకే 4500 కోట్ల రూపాయల నిధులతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టిందని, ఎన్నికల ఇచ్చిన హామీలన్నీ దశలవారిగా నెరవేరుస్తామని మహిళలకు దీపావళిక ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , టిడిపి గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి టిడిపి నంద్యాల మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి , నరేంద్ర రెడ్డి , సుధాకర్ , నాగేశ్వర్ రెడ్డి మహానంది రెడ్డి , గిరినాథ్ సెంటర్ నాగేశ్వరరావు అడ్వకేట్ బాబురావు , చాబోలు ఇలియాస్ , గుర్రప్ప మరియు అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా అంగన్వాడి కేంద్రాల నిర్వహణ

## -పర్యవేక్షణ లేకపోవడంతోనే నిర్లక్ష్యం అంటున్న గ్రామస్తులు.

**ఆంధ్ర ప్రగతి రుద్రవరం అక్టోబర్ 15:**
అంగన్వాడి చిన్నారులకు అక్షరాలతో పాటు ఆట పాటలను నేర్పిస్తూ వారి ఆలన పాలన చూసేందుకు దృఢమైన సంకల్పంతో ప్రభుత్వము అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసింది . ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు నిర్లక్ష్యం వహిస్తూ తల్లిదండ్రుల ఆశలను నీరు కారుస్తున్నారు. మండలంలోని మాచినేని పల్లె అంగన్వాడి కేంద్రంలో సోమవారం కార్యకర్త విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా తమ సొంత పనులను చేసుకుంటూ ఇంటి వద్ద ఉంటూ అంగన్వాడీ కేంద్ర నిర్వహణ పై నిర్లక్ష్యం వహిస్తుందని గ్రామస్తులు తెలిపారు. సోమవారం అంగన్ వాడి కేంద్రంలో ఆయా, ఇద్దరు చిన్నారులను కేంద్రంలో ఉంచుకొని అంగన్వాడి సెంటర్ ను నడుపుతుంది. అంగన్వాడి కేంద్రంలో 12 మంది చిన్నారులు ఉండగా కేవలం ఇద్దరే కేంద్రంలో ఉన్నారు . కానీ రికార్డులలో మాత్రం పిల్లలందరూ హాజరైనట్లు నమోదు చేసుకుంటూ తప్పుడు నివేదికలను ఉన్నతాధికారులకు చూపించి సొమ్ము చేసుకుంటున్నారు అన్న ఆరోపణలు వస్తున్నాయి. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటే ఇందుకు ప్రధాన కారణం అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే అంటున్న గ్రామస్తులు. సంబంధిత ఉన్నతాధికారులు అంగన్వాడీ కేంద్రాల నిర్లక్ష్యపు పనితీరును పర్యవేక్షించి అంగన్వాడీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# దొర్నిపాడు మండల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అఖిలప్రియ.



ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు అక్టోబర్ 15:
దొర్నిపాడు మండల కేంద్రం నందు మండల సమావేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆళ్లగడ్డ తాలూకా మొత్తంలో గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు కాంట్రాక్టర్లు కాంట్రాక్టులు తీసుకొని రోడ్ల పనులు చేయకుండా ఆపివేశారో వారందరికీ కూడా తాను ఒకటే చెబుతున్నానని, పనులు చేయని చోట పనులు మొదలు పెట్టండి లేదంటే మీ పై క్రిమినల్ కేసులు పెట్టి జైలు పంపడానికి తాము సిద్ధంగా ఉన్నామని, మేము ఎందుకు ఇంత గట్టిగా చెబుతున్నమంటే గత ఐదు సంవత్సరాలు గత ప్రభుత్వంలో కొంతమంది పనులు చేశారు కొంతమంది మేము ఏం చేసినా చెల్లుతాది మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అనే ఉద్దేశంతో ఉన్నారు. మేమైతే పార్టీలకు అతీతంగా పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఎవరైతే సర్పంచులుగా ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా ఎంపీపీలుగా గెలుచుకున్నారో వారికి ఇవ్వవలసిన గౌరవం మేము ఇస్తాం వారికి నిధులు కేటాయిస్తాం. గత ప్రభుత్వం లాగా కాదు. మా ప్రభుత్వం ప్రజలందరి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుంది. రాజకీయాలు నాలుగు సంవత్సరాలు పక్కన



పెడదాం చివరి ఒక సంవత్సరం నుంచి మొదలు పెడదాం. ఇప్పుడు అభివృద్ధి దోహదపడండి. మీకు మంచిది మాకు మంచిది దొర్నిపాడు మండలాన్ని అభివృద్ధి బాటలో తీర్చిదిద్దుతానని అఖిల ప్రియ హామీ ఇవ్వడం జరిగింది. మండల స్థాయి సమావేశంలో ప్రజలు ఏ సమస్యలు అయితే చెప్పారో వాటన్నింటినీ సంబంధిత అధికారులతో మాట్లాడి కచ్చితంగా నెరవేరుస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యాక్రమం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 15: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల పట్టణం %×××% టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని గవర్నమెంట్ మెడికల్ కళాశాల నందు ర్యాగింగ్ చెయ్యడం వలన జరిగే పరిణామాలు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యాక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల %×××% టౌన్ ఇన్స్పెక్టర్ సూర్యమౌళి గారు,మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు, నంద్యాల అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ గారు ముఖ్యఅధిదులుగా,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జయమ్మ ,వైస్ ప్రిన్సిపల్ ఆనంద్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం అంటే ఒక వ్యక్తిని అవమానించడం, లేదా చికాకు లేదా భయం లేదా బెదిరింపు మొదలగునవి చెయ్యడం నేరమని,విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిషేదించడం జరిగిందని, ర్యాగింగ్ చెయ్యడం వలన విధ్యార్థి జీవితం నాశనంకావడం మాత్రమే కాకుండా మీపై మీ తల్లిదండ్రులు పెంచుకున్న నమ్మకం,వారి ఆశలు అడియాశాలుగానే మిగిలిపోతాయని,ఏదైనా విద్యార్థి ఏదైనా ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తించబడినట్లైతే వెంటనే సస్పెండ్ జరుగుతుందని మరియు విద్య సంస్థ నుండి డిబార్ చెయ్యబడం జరుగుతుందని వారి స్కాలర్‌షిప్‌లు/ఫెలోషిప్‌లను నిలిపివేయడం,ఈవెంట్‌లలో ప్రాతినిధ్యం నుండి డిబార్ చేయడం వారి ఫలితాలను నిలిపివేయడం ప్రయాణ రాయితీలు మరియు క్యాంపస్ వంటి ప్రయోజనాలను ఉపసంహరించుకోవడం హాస్టల్ లేదా మెస్ నుండి సస్పెన్షన్ లేదా బహిష్కరణ వంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ర్యాగింగ్ చెయ్యడం వలన ఒక్క సారి విద్యార్థి దశలో కేసు నమోదైతే ప్రభుత్వరంగ సంస్థలలో ఉద్యోగం పొందే అవకాశం ఉండదని తెలియజేశారు.



ర్యాగింగ్ నిషేదంపై విద్య సంస్థల యజమానులకు విద్యార్తులకు అవగాహన కల్పించాలని,ఏదైనా ర్యాగింగ్ జరిగినట్లు వారి దృష్టికి వచ్చినట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని,దానిని కప్పిపుచే విదంగా చేసినట్లైతే యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రభుత్వం నుండి వారికి వచ్చే బెన్ఫిట్స్ నిలిపివేయ్యడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం సైబర్ క్రైమ్ నేరగాళ్ల పట్ల,సైబర్ క్రైమ్ నేరాల పట్ల ,సైబర్‌స్టాకింగ్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలనారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒక వ్యక్తిని (లేదా) వ్యక్తుల సమూహాన్ని వేధించడానికి ఫోటోలు, వీడియోలు ఇతర అభ్యంతరకర సందేశాలను ఇ-మెయిల్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి ఇతర సోషల్ మీడియాల ద్వారా పంపడం, పంపిస్తామని బెదిరించడం వంటివి సైబర్‌స్టాకింగ్ నేరాల క్రిందికి వస్తాయన్నారు అది నేరంగా పరిగణించడం జరుగుతుందని మరియు ఆన్‌లైన్ లో పరిచయమయ్యే స్నేహితులను నమ్మి మోసపోవద్దని, సైబర్ స్టాకింగ్ అనేది ముఖ్యంగా మహిళలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. చాలామంది మహిళలు వారి కీర్తి ప్రతిష్టలను, పరువును పోగొట్టుకుంటున్నారన్నారు. సోషల్ మీడియా ఖాతాలను యాక్సెస్ చేయడం ద్వారా ఆన్‌లైన్ కార్యకలాపాలు, వ్యక్తిగత సమాచారాన్ని నేరగాళ్లు తెలుసుకుంటున్నారన్నారు. జీపీఎస్, (లేదా) కొన్ని స్పైవేర్ లను ఉపయోగించి లొకేషన్ ను ట్రాక్ చేస్తున్నారన్నారు. సైబర్ స్టాకింగ్ గురికాకుండా సురక్షితంగా ఉండటానికి కొన్ని సూచనలు పాటించాలన్నారు. ఏదైనా సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు ప్రైవసీ సెట్టింగ్‌ను సెట్ చేసుకోవడం మంచిదని సూచించారు. స్నేహితుల అభ్యర్థనను అంగీకరించే ముందు సోషల్ మీడియాలో ఆ వ్యక్తి యొక్క ప్రామాణికతను తనిఖీ చెయ్యడం మంచిదని తెలిపారు.

అవసరం అయినప్పుడే మాత్రమే మొబైల్ లోని జీపీఎస్ వినియోగించాలని, మిగిలిన సందర్భాలలో ఎల్లప్పుడూ జీపీఎస్ ను ఆపివేయడం వల్ల స్టాకర్ మీ లొకేషన్ ను కనుగొనలేరన్నారు. సోషల్ మీడియాలో పరిచయమయ్యే ఆన్‌లైన్ స్నేహితులను నమ్మవద్దన్నారు. ఆన్‌లైన్ లో పరిచయమైన స్నేహితులు మీ ఫొటోలు, వ్యక్తిగత సమాచారం ఇవ్వవలసిందిగా డిమాండ్ చేసిన మీ ఫోటోలు/వీడియో లు ఇతర సమాచారం వారితో పంచుకోవద్దని తెలిపారు.

వ్యక్తిగత సమాచారం / ఫోటోలు / వీడియోలను సోషల్ మీడియాలో ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. మీ కార్యకలాపాలను ఆన్‌లైన్‌లో పోస్ట్ చేస్తున్నప్పుడు మీ లొకేషన్ ని ఎవరికి షేర్ చెయ్యవద్దన్నారు. ఎవరైన సైబర్ స్టాకింగ్ నేరాలకు పాల్పడుతున్నా, పాల్పడతారని అనుమానం వచ్చిన ఆలస్యం చెయ్యకుండా వెంటనే మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని తెలియజేశారు.

## ఆళ్లగడ్డలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు.




ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ అక్టోబర్ 15: ప్రపంచ విద్యార్థుల దినోత్సవం పురస్కరించుకొని మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా మాజీ 11 వ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమిర్ భాష ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ టౌన్ సిఐ చిరంజీవి మరియు ఆళ్లగడ్డ టౌన్ ఎస్సై జయన్న విచ్చేసి ఆళ్లగడ్డ టౌన్ లోని ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల అర్పించి ఘనమైన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి వై చంద్రశేఖర్ మరియు ఆళ్లగడ్డ టౌన్ లోని ఐ డి ఎస్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ఏపీజే అబ్దుల్ కలాం అమర్ రహే ఏపీజే అబ్దుల్ కలాం కు జై భారత్ మాతాకీ జై భారత్ అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా సిఐ చిరంజీవి మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం వారి జీవన విధానం మరియు వారి దర్శనికత ప్రజలకు స్ఫూర్తి తెలుపుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ పట్ల ఆయనకున్న భారతదేశం పేరు ప్రపంచంలో ఉన్నత స్థాయిని నిలబెట్టిందని తెలుపుతూ విద్యార్థులు ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా మార్గదర్శకంగా తీసుకోవాలని తెలుపుతూ వారు యువతకు మార్గదర్శకులు వారి సందేశాల ద్వారా సమాజంలో ప్రేరణ కలిగించి కర్తవ్యా బోధన చేసిన మార్గదర్శి అని కొనియాడారు. వారు ప్రజల రాష్ట్రపతిగా చేసిన సేవలు ఎనలేనివి అన్నారు. ఎస్సై జయన్న మాట్లాడుతూ విద్యార్థులు యువకులు దేశ సంపదని తెలుపుతూ కలలు కనండి సాకారం చేయండి స్ఫూర్తిగా విద్యార్థులు చదువులలో ఒక లక్ష్యాన్ని మార్గం చేసుకొని బంగారు భవిష్యత్తుకు ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా అపుస్మ అధ్యక్షులు అమిర్ భాష మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం నీతి నిజాయితీ నిరాడంబరత దేశభక్తి నిలువెత్తు నిదర్శనం తెలుపుతూ ఏపీజే అబ్దుల్ కలాం ఒక రచయితగా ఇంజనీరుగా శాస్త్రవేత్తగా రాజకీయవేత్తగా ప్రొఫెసర్ దేశానికి చేసిన సేవలు భారతీయుల గుండెలలో చిరస్మనీడిగా నిలిచిపోయాడు.


## జీవి మాల్ దసరా బంపర్ విజేత శాంతి సాగర్.!

**-మారుతి వ్యాగనర్ కారు బహుమతి. - లక్కీ డిప్ లో బహుమతి పొందిన శాంతి సాగర్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 15: దసరా పండుగ నవరాత్రుల ను పురస్కరించుకొని జీవి మాల్ యాజమాన్యం బంపర్ డ్రా ఏర్పాటుచేసింది. నవరాత్రుల సందర్భంగా 2 వేలు బట్టలు కొన్నవారికి బహుమతులు అందజేసింది. కస్టమర్ కోసం బంపర్ డ్రా ఏర్పాటుచేశారు. బంపర్ డ్రా లో గెలుపొందిన వారికి మారుతి వ్యాగన్ కారు అందించనున్నారని ప్రకటించారు. పండుగ సందర్భంగా జీవి మాల్ లో అన్ని వర్గాల ప్రజలను ఆకర్శించేవిధంగా బట్టలు ఉన్నాయి. పండుగ ముగిసింది. బంపర్ డ్రా కు మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్,సీనియర్ న్యాయవాది ,మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి,కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్,రియల్ ఎస్టేట్ వ్యాపారి పబ్బతి వేణు,జీవి మాల్ బిల్డింగ్ యజమాని మారం శ్రీనివాసుల చేతుల మీదుగా లక్కీ డిప్ నిర్వహించారు. డిప్పులో ఎన్జీఓ కాలనికి చెందిన శాంతి సాగర్ కు అదృష్టం వరించింది. జీవి మాల్ మేనేజర్ జనార్ధన్,సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జీవి మాల్ ప్రారంభించిన ఏడాదిలోనే మంచి నాణ్యత కల్గిన దుస్తులు,చీరెలు అందిస్తుండడంతో మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. పేద,మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ధరలు ఉండడతో జీవి మాల్ వ్యాపారంలో ముందువరుసలో చేరిందని అన్నారు. నంద్యాల జిల్లా కావడంతో ఇలాంటి మాల్స్ ఏర్పాటుచేయడం వల్ల ఎందరో నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని అన్నారు. మరొకరికి ఉపది కల్పిస్తున్న వారికి ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. నంద్యాలలో జీవి మాల్ లో ధర తక్కువ,నాణ్యత ఎక్కువ అనే పేరు వచ్చిందని అన్నారు. జీవి మాల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

## ఘనంగా మాజీ కౌన్సిలర్ మంచాల విజయభాస్కర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్15: నంద్యాల తెలుగుదేశం పార్టీ 23 వార్డు (నూనెపల్లె) టిడిపి మాజీ కౌన్సిలర్ మంచాల విజయభాస్కర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను నంద్యాలపట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొనడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. మంచాల విజయ్ భాస్కర్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ రాష్ట్ర , జిల్లా పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ, తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలో తన వంతు ప్రాధాన్యత పోషిస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ మంచాల విజయ్ భాస్కర్ రెడ్డి ని ఎల్లవేళలా గౌరవిస్తుందన్నారు. అలాగే విజయ్ భాస్కర్ రెడ్డి గారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల తెలుగుయువత అసెంబ్లీ అధ్యక్షులు మంచాల అవినాష్ రెడ్డి , టిడిపి నాయకులు కల్లె విజయ్ , వసంత రమేష్ , కల్లే సునీల్ కుమార్ , శివకుమార్ గౌడ్ , సోమగాని నాని గౌడ్ పిక్కిలి కృష్ణ కాంత్ , సుమంత్ పల్లెపు రామకృష్ణ , కిల్లె రవికుమార్ , కల్లె అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భారతరత్న అబ్దుల్ కలాం జయంతి

### -దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 15: మంగళవారం భారతరత్న మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నిర్వహించే ప్రపంచ విద్యార్థి దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముగ్గురు దివ్యాంగ విద్యార్థులకు అయిదు వేల రూపాయలు ఉపకార వేతనాలుగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ కశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఉపకార వేతనాల దాత కశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. అబ్దుల్ కలాం ఆదర్శంగా విద్యార్థులు గొప్ప లక్ష్యాలను నిర్ణయించుకుని క్రమశిక్షణతో, అంకిత భావం, అకుంఠిత దీక్ష తో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే గొప్ప విజయాలు సాధించవచ్చు అన్నారు. విద్యార్థులు తాము సాధించే వ్యక్తిగత విజయం సమాజానికి ఉపయోగపడే విధంగా మలచుకోవాలని, అప్పుడే ఆ విజయానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్,జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు కూర ప్రసాద్,సోమేశుల నాగ రాజు, సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, బాల అకాడమీ రవీంద్ర, మేడా చంద్రశేఖర్, సుధీర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియాలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులకు ఘన స్వాగతం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 15 :ఈ నెల 17, 18, 19 తేదీలలో ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ విక్టోరియన్ పార్లమెంట్ సమావేశంలో పాల్గొనేందుకు వారి ఆహ్వానం మేరకు ఆస్ట్రేలియా చేరుకున్న నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డి లకు ఆస్ట్రేలియా విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది. మా ఏ జై టీడీపీ ఆస్ట్రేలియా విభాగం ఆధ్వర్యంలో ఎంపీ బైరెడ్డి శబరి దంపతులకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఆస్ట్రేలియాలో స్థిరపడ్డ మా తెలుగువాళ్ళను కలుసుకోవడం ఆనందంగా ఉందని, వారి ఆత్మీయ స్వాగతం మరువలేనిది అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్ శివ చరణ్ రెడ్డిలు అన్నారు.

## ముంబై హీరోయిన్ జెత్వానీ కేసు.. పోలీసు అధికారుల బెయిల్ పిటిషన్లపై విచారణను వాయిదా వేసిన హైకోర్టు



అమరావతి, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 15:ద ముంబై హీరోయిన్ జెత్వానీ కేసులో ఐపీఎస్ అధికారులు క్రాంతి రాణా టాటా, విశాల్ గున్ని, అప్పటి దర్యాప్తు అధికారి సత్యనారాయణ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణను ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా... తాజాగా ఈ కేసును సీఐడీకి అప్పగించారని, కౌంటర్లు వేసేందుకు సమయం ఇవ్వాలని కోర్టును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. కేసు డిస్పోజ్ అయ్యేంత వరకు పోలీస్ అధికారులకు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు అమలయ్యేలా చూడాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు. ఈ క్రమంలో తదుపరి విచారణను ఈ నెల 23కు హైకోర్టు వాయిదా వేసింది.